


మంగళవారం 31-3-2026 పేజీ :12

## వచ్చే ఆర్థిక సంవత్సరానికి కావాల్సిన బడ్జెట్ విషయంలో ప్రణాళికాబద్ధంగా ఉండాలి

### శ్రీరాంపూర్ ఏరియా జీఎం మునిగంటి శ్రీనివాస్

**మంచిర్యాల, 30,మార్చి (ప్రజా జ్యోతి):**

వచ్చే ఆర్థిక సంవత్సరానికి అవసరమైన బడ్జెట్ విషయంలో ప్రణాళికాబద్ధంగా ముందస్తు సిద్ధతతో ఉండాలని శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ సూచించారు. 202526 ఆర్థిక సంవత్సరం ముగియనున్న నేపథ్యంలో సోమవారం శ్రీరాంపూర్ ఏరియా జీఎం కార్యాలయం లోని సమావేశ మందిరంలో ఆయన అధ్యక్షతన ఫైనాన్స్ సమీక్ష సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో కలిసి ఆర్థిక వ్యవహారాలను సమీక్షించారు.



## డీహెచ్పీఎస్ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి.

### ---జిల్లా కార్యదర్శి దేవి పోచన్న

**లక్షెట్టిపేట, మార్చి 30(ప్రజాజ్యోతి) :** వచ్చే నెల 2న మందమర్రిలో నిర్వహించనున్న దళిత హక్కుల పోరాట సమితి (డి హెచ్ పి ఎస్)2 వ జిల్లా మహా సభలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి దేవి పోచన్న పిలుపునిచ్చారు. సోమవారం మార్కెట్ యార్డ్ ఆవరణలో పోస్టర్ విడుదల చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూస్వాతంత్రం వచ్చి 79 సంవత్సరాలు గడుస్తున్న దళితుల బతుకులు మారలేదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సబ్ ప్లాన్ నిధులే లేకుండా చేసాయన్నారు. తక్షణమే సబ్ ప్లాన్ నిధులు విడుదల చేసి దళితుల అభివృద్ధి కోసం పాటుపడాలని ఈ ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వచ్చిన తర్వాత దళితుల పైన హింస మూడు రేట్లు పెరిగిందన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాలలో దళితుల పరిస్థితి అధ్వానంగా తయారైందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చినటువంటి హామీ అంబేద్కర్ అభయ హస్తం రూ.12 లక్షలు రూపాయలు తక్షణమే విడుదల చేసి దళిత అభివృద్ధికి పాటుపడాలని భారత రాజ్యాంగం కల్పించిన హక్కులు చట్టబద్ధంగా అమలు చేయాలని నేడు ప్రభుత్వ రంగం మొత్తం కార్పొరేట్ చేతిలోకి వెళ్ళిపోయిందన్నారు. ప్రైవేట్ రంగాల్లో రిజర్వేషన్ అమలు చేయాలని దళితుల పై జరుగుతున్నటువంటి దాడులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టాలన్నారు. బ్యాక్ లాగ్ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని వారు డిమాండ్ చేశారు. దళిత హక్కుల పోరాట సమితి 2వ జిల్లా మహా సభలు మందమర్రి పట్టణంలోని ఏఐటీయూసీ కార్యాలయంలో లో ఏప్రిల్ 1వ తేదీ న జరిగే మహాసభలను దళితులు, మేధావులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ లక్షెట్టిపేట మండల కార్యదర్శి మేదరి దేవ వరం, డి హెచ్ పి ఎస్ జిల్లా నాయకులు దుర్గం దేవదాస్, పొనగంటి యోసేపు, సత్తన్న రాజన్న ఎల్లయ్య రవి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## గోదావరి తీరంలో మారుతీ నామస్మరణ..

### -ఘనంగా హనుమాన్ భిక్షా వితరణ

దండపల్లి, మార్చి 30(ప్రజాజ్యోతి)

మండలంలోని గూడెం గ్రామ సమీపాన గోదావరి నది తీరంలో ఉన్నటువంటి శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయ ప్రాంగణం భక్తిపారవశ్యంతో పునీతమైంది. కఠిన నియమ నిష్ఠలతో హనుమాన్ మాలధారణ చేసి, కాలినడకన కొండగట్టు క్షేత్ర దర్శనానికి బయలుదేరిన స్వాములకు సోమవారం గోదావరి తీరంలో ఉన్న భక్త ఆంజనేయ స్వామి ఆలయంలో స్థానిక గూడెం హనుమన్ స్వాములు అత్యంత భక్తిశ్రద్ధలతో సుమారుగా 500కు పైగా స్వాములకు భిక్షా (అన్నప్రసాద) కార్యక్రమాన్ని నిర్వహించారు. పవిత్ర గోదావరి నదిలో స్నానమాచరించి, స్వామివారిని దర్శించుకున్న అనంతరం పాదయాత్ర స్వాములక, భక్తిశ్రద్ధలతో అన్నప్రసాద వితరణ చేశారు. 'జై శ్రీరామ్.. జై హనుమాన్' నామస్మరణతో గోదావరి తీరమంతా ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. పవిత్రమైన పుణ్యక్షేత్రంలో, స్వామివారి సన్నిధిలో మాలధారులకు సేవ చేయడం తమ అదృష్టమని నిర్వాహకులు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గూడెం,రంగంపల్లి గ్రామ స్వాములు , మరియు చుట్టు పక్కల భక్తులు పెద్ద సంఖ్యలోపాల్గొని భిక్షా సేవలో భాగస్వాములయ్యారు.



## మండలంలో అసాంఘిక కార్యకలాపాలను పూర్తిగా రూపుమాపాలి

- మహిళా పోలీసు సిబ్బందికి ప్రత్యేకంగా విశ్రాంతి గది ప్రా రంభం
- బజార్ హత్నూర్ పోలీస్ స్టేషన్ పరిశీలన
- రిబ్బన్ కట్ చేసి నూతన గది ని ప్రారంభించిన మహిళా కా నిస్టేబుళ్లు
- గంజాయి, గుడుంబా, రాయి తీ బియ్యం, పశువుల అక్రమ రవాణా పై దృష్టి సారించాలి
- గ్రామాలను సందర్శిస్తూ విపిఓ విధానాన్ని పూర్తిగా అమలు చేయాలి
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



# ప్రజా సంక్షేమం, అభివృద్ధి దిశగా ప్రభుత్వం చర్యలు

**మంచిర్యాల, 30,మార్చి (ప్రజా జ్యోతి):** ప్రజల సంక్షేమం, అభివృద్ధి దిశగా ప్రభుత్వం సమగ్ర చర్యలు తీసుకుంటోందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డులో నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని సోమవారం ఆకస్మికంగా సందర్శించి పనుల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులో ఉంచేందుకు 129.25 కోట్లతో ప్రభుత్వ ఆసుపత్రి, 23.75 కోట్లతో క్రిటికల్ కేర్ విభాగాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ ప్రజలకు వేగవంతమైన, నాణ్యమైన సేవలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. అనంతరం ఆసుపత్రిలో ఆర్ఎంఓ డా. శ్రీధర్, పర్యవేక్షకులు వేదవ్యాస్‌లతో కలిసి వార్డులు, డయాలసిస్ కేంద్రం, ప్రహరీ గోడ, మరమ్మత్తుల పనులు, రిజిస్టర్లను పరిశీలించారు. ప్రతిరోజూ దాదాపు వెయ్యి మంది రోగులు వైద్య సేవల కోసం ఆసుపత్రికి వస్తున్నారని, వారికి మెరుగైన సేవలు అందించాలని సూచించారు. నూతన భవన నిర్మాణం తుది దశలో ఉందని, త్వరలోనే ఆసుపత్రిని కొత్త భవనానికి మార్చే చర్యలు చేపడతామని తెలిపారు. ఎక్స్‌రే ద్వారా రోజుకు సుమారు 200 మంది సేవలు పొందుతున్నారని, అత్యవసర సేవల కోసం అంబులెన్స్ సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. ప్రజలకు ఏడాది పొడవునా ఎలాంటి లోటుపాట్లు లేకుండా వైద్య సేవలు అందించేందుకు అవసరమైన మందులు, శస్త్రచికిత్సలు, నాణ్యమైన ఆహారం అందించేలా కార్యాచరణ సిద్ధం చేస్తున్నామని తెలిపారు. మాతా శిశు



ఆసుపత్రిలో అధిక సంఖ్యలో ప్రసవాలు జరగడం ఆనందకరమని, వర్షాకాలంలో గర్భిణులకు సమస్యలు లేకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. లక్షెట్టిపేట, చెన్నూర్, బెల్లంపల్లి ప్రాంతాల్లోని సామాజిక ఆరోగ్య కేంద్రాల ద్వారా సేవలు విస్తరిస్తున్నట్లు చెప్పారు. అనంతరం నస్పూర్ మండలంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయా న్ని సందర్శించి అదనపు గదుల నిర్మాణాన్ని పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని, వారి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. వెనుకబడిన విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని, సులభంగా అర్థమయ్యే విధంగా బోధన చేయాలని అన్నారు.

తదనంతరం పాత మంచిర్యాల ప్రాంతంలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అనిత, డిప్యూటీ మేయర్ సల్లా రమ్య, కార్పొరేటర్ తూముల నరేష్‌లతో కలిసి ప్రత్యేక వైద్య నిపుణుల శిబిరం, హెచ్‌పీవీ టీకా కార్యక్రమాన్ని ప్రారంభించారు.

# గ్రంథాలయాల అభివృద్ధికి సమిష్టిగా కృషి

**మంచిర్యాల, 30,మార్చి ( ప్రజా జ్యోతి):** మంచిర్యాల జిల్లాలోని గ్రంథాలయాల అభివృద్ధికి అధికారులు సమిష్టిగా కృషి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య అన్నారు. జిల్లాలోని నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో తన ఛాంబర్‌లో సోమవారం నిర్వహించిన జిల్లా గ్రంథాలయ సంస్థ సర్వసభ్య సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి సరిత, ఇతర అధికారులతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో గ్రంథాలయాల అభివృద్ధికి పలు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. 2026-27 సంవత్సరానికి గాను పార్ట్-1 కింద రూ.1,06,96,992 బడ్జెట్ అంచనా రూపొందించగా, పార్ట్-2 కింద రూ.1,66,13,000 బడ్జెట్ ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు వెల్లడించారు. ఆర్ఆర్ఆర్ఎల్ఎఫ్ మ్యాచింగ్, నాన్ మ్యాచింగ్ పథకాల కింద నిధుల మంజూరు కోసం ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థుల కోసం అవసరమైన పుస్తకాలను అందుబాటులో ఉంచుతున్నామని, వేసవి దృష్ట్యా గ్రంథాలయాలలో ఎయిర్ కండీషనర్లు, కూలర్లు, వాటర్ మోటార్లు, గ్యాస్ సదుపాయాలు, సీసీ కెమెరాలు ఏర్పాటు



చేయాలని సూచించారు. అలాగే పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, గ్రామపంచా యతీలలో గ్రంథాలయ పన్ను వసూళ్లపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. దివ్యాంగుల కోసం ప్రత్యేక వసతులు కల్పిస్తూ అవసరమైన పుస్తకాలు, కంప్యూటర్లు, హెడ్‌ఫోన్లు, స్పీకర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లా కేంద్ర గ్రంథాలయం, శాఖా గ్రంథాలయాల అభివృద్ధికి సంబంధిత శాఖలు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, జిల్లా విద్యాధికారి ఎస్. యాదయ్య, జిల్లా పౌర సంబంధాల అధికారి ఎం. కృష్ణమూర్తి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ సాధనకై అఖిలపక్ష సమావేశం

**లక్షెట్టిపేట, మార్చి 30(ప్రజాజ్యోతి):** ఇటీవల కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ లో నియోజకవర్గాల పెంపుపై చేసిన ప్రకటనతో, రాష్ట్రంలో అసెంబ్లీ స్థానాల పెరుగుదల నేపథ్యంలో లక్షెట్టిపేటను తిరిగి నియోజకవర్గంగా ఏర్పాటుకై అఖిలపక్ష నాయకులు సమావేశమయ్యారు. సోమవారం కేతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన స్థానిక ఐబీ విశ్రాంత భవనంలో ఏర్పాటు చేసిన అఖిలపక్ష నాయకుల సమావేశానికి జన్నారం, దండేపల్లి,లక్షెట్టిపేట, హాజీపూర్ మండలాల నాయకులు పాల్గొని కార్యాచరణ గురించి చర్చించారు. ఈ సందర్భంగా పలు పార్టీల నాయకులు, మేధావులు, సామాజిక వేత్తలు మాట్లాడుతూ.... గతంలో మంచిర్యాల జిల్లాలో లక్షెట్టిపేట నియోజకవర్గంగా ఉండేదని, అప్పటి నిజాం ప్రభుత్వం నుంచి ఈ పట్టణం తాలూకాగా ఉండి, ఎంతో గొప్ప చరిత్రను కలిగిన విషయం మరువలేనిదన్నారు. లక్షెట్టిపేటను తిరిగి నియోజకవర్గం చేయడానికి మొదలు పెట్టిన ఈ కార్యక్రమాన్ని అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏప్రిల్ 14న పెద్ద ఎత్తున పార్టీలకు, కులాలకు, మతాలకు అతీతంగా పాల్గొని మండల అధికారులకు, జిల్లా అధికారులకు వినతిపత్రాలు ఇవ్వాలని నిర్ణయించారు. లక్షెట్టిపేటకు పూర్వవైభవం రావాలంటే నియోజకవర్గ కేంద్రంగా ఏర్పాటు చేయాలని, ఇందుకోసం అందరం కలిసికట్టుగా ఉద్యమించాలని నాయకులు పిలుపునిచ్చారు. ఇప్పటికే అభివృద్ధి విషయంలో లక్షెట్టిపేటకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు.



# శుభ్రత ప్రత్యేక డ్రైవ్ ప్రతి ఒక్కరి ఆరోగ్య బాధ్యతలకు శుభ్రత

**మంచిర్యాల, 30, మార్చి ( ప్రజా జ్యోతి ):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజాపాలనప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమం"లో భాగంగా మంచిర్యాల పట్టణంలో శుభ్రతపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పిలుపు మేరకు, మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 56వ డివిజన్‌లో "మంచిర్యాల శుభ్రత ప్రతి ఒక్కరి ఆరోగ్య భద్రత" పేరుతో నిర్వహించిన ఈ ప్రత్యేక డ్రైవ్‌లో ఎమ్మెల్యే సతీమణి, జిల్లా మాజీ డిసిసి అధ్యక్షురాలు శ్రీమతి కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు పాల్గొన్నారు. మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్ల రమ్య-మహేష్, స్థానిక కార్పొరేటర్ నల్ల శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వీధుల శుభ్రపరిచే పనులు, చెత్త తొలగింపు, కాలువల పరిశుభ్రత, పారిశుధ్యంపై ప్రజలకు అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా సురేఖ ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ, శుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా వ్యాధులను నివారించవచ్చని తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న శుభ్రత కార్యక్రమాలకు ప్రజలు సహకరించాలని పిలుపునిచ్చారు.

## సింగరేణి రిటైర్మెంట్ కార్మికుల సమస్యలపై వినతిపత్రం సమర్పణ

**మంచిర్యాల, 30, మార్చి ( ప్రజా జ్యోతి ):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ఏరియాలో సింగరేణి బొగ్గు గనుల్లో పనిచేసి రిటైర్మెంట్ పొందిన కార్మికులు తమ సమస్యల పరిష్కారానికి గాను జనరల్ మేనేజర్ కార్యాలయంలో డిప్యూటీ పర్సన్ మేనేజర్ ఎస్.వి. రాజేశ్వరరావుకు వినతిపత్రం సమర్పించారు. సోమవారం దేశవ్యాప్తంగా రిటైర్మెంట్ కార్మికులు ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిర్వహిస్తున్న ధర్నాకు సంఘీభావంగా స్థానికంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. టౌన్‌షిప్‌లోని బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ప్లేకార్డులతో నిరసన వ్యక్తం చేసిన అనంతరం, ర్యాలీగా జిఎం కార్యాలయానికి చేరుకుని వినతిపత్రాన్ని అందజేశారు. కార్మికులు తమ డిమాండ్లను వినతిపత్రంలో ప్రస్తావిస్తూ, రిటైర్మెంట్ పొందిన ప్రతి కార్మికునికి కనీసం 10 వేల పెన్షన్ ఇవ్వాలని, ప్రతి మూడు నెలలకు పెరిగే డీఏను పెన్షనర్లకు అమలు చేయాలని కోరారు.



# జనగణన పకడ్బందీగా చేపట్టాలి

**డైరెక్టర్ ఆఫ్ సెన్సెస్ భారతి హోలీ కేరీ**



**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 30, (ప్రజా జ్యోతి):** ప్రతి జిల్లాలో జనగణన ఎలాంటి లోటుపాట్లకు ఇవ్వకుండా పకడ్బందీగా చేపట్టాలని సెన్సెస్ డైరెక్టర్ భారతీ హోలీకేరి ఆదేశించారు.జనగణన2027 నిర్వా హణ కు సంబంధించి గృహ సముదాయాల బ్లాక్ లు (హౌ జ్ లిస్టింగ్ బ్లాక్‌లు)ను ఖచ్చితంగా గుర్తించి, వాటి వివరా లను సెన్సస్ మేనేజ్‌మెంట్ అండ్ మానిటరింగ్ సిస్టమ్ పో ర్టల్‌లో నమోదు చేయాలని డైరెక్టర్ ఆఫ్ సెన్సస్ భారతి హోలికేరి జిల్లా అధికారులను ఆదేశించారు.సోమవారం హై దరాబాద్ నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జి ల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఇతర శాఖల అధికారు లతో జనగణన2027 విధి విధానాలపై ఆమె సమగ్రంగా చర్చించారు.మే 11 నుంచి ప్రా రంభం కానున్న జనగణన కా ర్యక్రమాన్ని దృష్టిలో ఉంచు కుని, ప్రతి జిల్లాలో అవసరా నికి 10 శాతం అధికంగా ఎ న్యుమేటర్లు, సూపర్వైజర్లను గుర్తించి నియమించాలని సూ చించారు. నియమితులైన వా రి పూర్తి వివరాలను సీ ఎం ఎం ఎస్ పోర్టల్‌లో తప్పని స రిగా నమోదు చేయాలని పే ర్కొన్నారు. ఎన్యుమరేటర్ల నియామకంతో పాటు, ముంద స్తుగా అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్‌ల ను జనాభా ఆధారంగా, రెవె న్యూ గ్రామాలు, పంచాయతీ లు, వార్డుల వారీగా హౌజ్ లిస్టింగ్ బ్లాక్‌లుగా విభజించా లని ఆదేశించారు. క్షేత్రస్థాయి లో పరిశీలన నిర్వహించి, ఇళ్ల ను ప్రత్యక్షంగా గుర్తిస్తూ బ్లాక్ లను రూపొందించాల్సిందిగా సూచించారు. ఒక్కో హౌజ్ లిస్టింగ్ బ్లాక్‌లో సుమారు 700 నుంచి 850 మంది జనా భా ఉండేలా సమతుల్యంగా విభజన చేయాలని తెలిపా రు. ఫీల్డ్ స్థాయిలో పరిశీలన లేకుండా బ్లాక్‌లను రూపొంది స్తే, కొన్ని ఇళ్లు మిస్సయ్యే అవ కాశం ఉండటంతో పాటు, కొ న్నిచోట్ల అధిక జనాభా, మరి కొన్నిచోట్ల తక్కువ జనాభా ఉండే ప్రమాదం ఉంటుందని, అందువల్ల హౌజ్ లిస్టింగ్ ప్రక్రి యను అత్యంత జాగ్రత్తగా ని ర్వహించాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ, హౌజ్ లిస్టింగ్ బ్లా క్‌లను నిబంధనలకు అనుగుణంగా రూపొందించేందుకు చ ర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఎన్యుమేటర్లు, సూ పర్వైజర్లను కూడా అవసరానికి మించి 10 శాతం వరకు నియమించేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని వెల్లడిం చారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ట్రైనీ కలెక్టర్ సలోని చా బ్రా, ఆర్డీవో స్రవంతి, డీ ఆర్ డీ ఏ పి డి రవీందర్, అధికారు లు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదులను త్వరిత గతిన పరిష్కరించాలి

**ప్రభుత్వ లక్ష్యాలను సమర్థ వంతంగా అమలు చేయాలి**

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 30, (ప్రజా జ్యోతి) :** జిల్లాలో ప్రభుత్వ సంక్షేమ కా ర్యక్రమాల అమలులో ఎలాం టి నిర్లక్ష్యం సహించబోమని జిల్లా కలెక్టర్ రాజర్షి షా స్పష్టం చేశారు. ప్రజావాణి పోర్టల్‌లో నమోదయ్యే ప్రజా ఫిర్యాదుల ను నిర్దిష్ట గడువులోగా పరి ష్కరించడం అధికారుల ప్రధా న్య కర్తవ్యమని ఆయన పేర్కొ న్నారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వ హించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల అర్జీలను కలెక్టర్ స్వ యంగా స్వీకరించారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, సామా జిక భద్రతా పెన్షన్లు, ఉపాధి హామీ పనులు, భూ భారతి సమస్యలు తదితర అంశాల కు సంబంధించి మొత్తం 101 ఫిర్యాదులు అందినట్లు తెలిపారు. వీటిపై తక్షణ చర్యలు తీసుకుని, సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖల అధి కారులు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు.ఈ సందర్భంగా నిర్వహించిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి ద్వారా అందే ప్రతి ఫిర్యాదును 30 రోజుల్లోపు పరిష్కరించాలని స్పష్టం చేశారు. మండల స్థాయిలో ఎంపీడీవోలు, ఇతర అధికారులు క్షేత్రస్థాయిలో ప ర్యవేక్షణ చేపట్టి, సమస్యలపై తీసుకున్న చర్యల నివేదికల ను సమయానికి పోర్టల్ లో నమోదు చేయాలని సూచించా రు.పదేపదే ఒకే సమస్యపై ఫిర్యాదులు రావడం జరుగ కుండా శాశ్వత పరిష్కారాలపై దృష్టి సారించాలని, అప్పీల్ కేసులను రెండు నుంచి మూడు రోజుల్లోనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించిన అధికారులపై కఠిన చర్య లు తప్పవని హెచ్చరించారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాజేశ్వర్, ట్రైనీ కలెక్టర్ సలోని చాబ్రా, ఆర్డీవో స్రవంతి, డీఆర్‌డీవో రవీందర్, డివైఎస్‌ఓ శ్రీనివాస్, డీఏండబ్ల్యూఓ కలీం, తహసీ ల్దార్ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ రాజు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## హత్య కేసులో ముగ్గురు నిందితులు అరెస్ట్

**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 30, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ లోని శాంతినగర్ కు చెందిన ఎ1) పవార్ రాకే ష్ ఏ లఖన్ ం/శీ గోపాల్ ప వార్, ఎ2) రవి పవార్ గోపాల్ పవార్, ఎ3) గోపాల్ పవార్ లను హత్య కేసులో అరెస్టు చేసి రిమాండ్ తర లిం చినట్లు ఆయన పేర్కొన్నారు. శుక్రవారం అర్ధరాత్రి ఒంటి గం టకు ఆదిలాబాద్ పట్టణం లో నిశాంతి నగర్ ఏరియా లో జ రిగిన హత్య కేసులో నిందితులను ముగ్గురిని అరెస్టు చేసిన ట్లు కేసు దర్యాప్తు అధికారి రాహుల్ కాంత్ ఐపీఎస్ వివరా లను తెలిపారు.ఈ హత్యకు వివాహేతర సంబంధం కారణ మని ప్రాథమిక విచారణలో వెల్లడైందని తెలిపారు. నింది తులు ఒకే కుటుంబానికి చెందిన తండ్రి ఇద్దరు కొడుకులు, ప్రధాన నిందితుడు చిన్న కొడు కు,తన అన్న తండ్రి ముగ్గురిని ఆదిలాబాద్ పట్టణంలోని శాం తినగర్ ఏరియాలో వన్ టౌన్ ఇన్స్పెక్టర్ బి సునీల్ కుమార్ ఆధ్వర్యంలోని బృందం పట్టు కోవడం జరిగిందని తెలిపారు. శుక్రవారం అర్ధరాత్రి ఒంటి గం ట ప్రాంతంలో ఆదిలాబాద్ పట్టణంలోని శాంతినగర్ లో బాధితుడు మహమ్మద్ అర్బ జ్ (25) ను అదే కాలనీలో నివాసంలో ఉండే మహిళతో వి వాహేతర సంబంధం ఉన్న కారణంతో మహిళ భర్త, నింది తుడు పవార్ రాకేష్ ఏ లఖన్, తన అన్న రవి పవార్, తం డ్రి గోపాల్ పవార్ పథకం ప్రకారం బాధితుని తలపై కర్రతో దాడి చేసి బాధితుడి మరణా నికి కారణం అవడం జరిగిందని తెలిపారు.



## ఆదిలాబాద్ జిల్లా సహకార ఇంచార్జీ అధికారిగా మాదా సత్యనారాయణ

**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 30, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ జిల్లా సహకార శాఖ ఇంచార్జి అధికారిగా బా మాదా సత్యనారాయణ బా ధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సోమవారం కలె క్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా ను మ ర్యాదపూర్వకంగా కలిసి పు ష్పగుచ్ఛం అందజేశారు. జిల్లా లో సహకార రంగ అభివృద్ధి, రైతులకు అందిస్తున్న సేవలు, ప్రస్తుత కార్యక్రమాల అమలు తదితర అంశాలపై కలెక్టర్ తో చర్చించారు. సహకార సంఘా ల బలోపేతానికి, పారదర్శ కం గా సేవలు అందించేందుకు క ట్టుబడి పనిచేస్తానని మాదా సత్యనారాయణ పేర్కొన్నారు.దజిల్లా అభివృద్ధిలో సహకార శాఖ కీలక పాత్ర పోషించా ల్సిన అవసరం ఉందని, ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు ప్రజల కు మెరుగైన సేవలు అందించ డంతో పాటు, రైతు సంక్షేమా నికి ప్రత్యేకంగా దృష్టి సారిం చాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాజేశ్వర్, శిక్షణ కలెక్ట ర్ సలోని చాబ్రా, సంబంధిత శాఖాధికారులు పాల్గొన్నారు.

## ఆదిలాబాద్ ఆర్ట్స్ కామర్స్ డి గ్రీ కళాశాల లో ఘణంగా ఆ హార ఉత్సవ్

**హాజరైన మున్సిపల్ చైర్మన్ బండారి అనూషా**

**ఆదిలాబాద్ టౌన్, మార్చి 30, (ప్రజా జ్యోతి):** అదిలాబాద్ పట్టణంలోని ప్ర భుత్వ ఆర్ట్స్ కామర్స్ డిగ్రీ క ళాశాలలో సోమవారం తెలం గాణ నేషనల్ గ్రీన్ క్రాఫ్స్ & ఈ కో క్లబ్ ఆధ్వర్యంలో ఆహార ఉత్సవ్ కార్యక్రమాన్ని ఘణం గా నిర్వహించారు. దీనికి ము న్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష సతీష్ ముఖ్య అతి థిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.అతిక్ బేగంతో కలిసి ఆహార ఉత్సవంలో పా ల్గొని విద్యార్థులు రాగి జావా పండ్లను వివిధ ఆకారాలలో చేపట్టిన ప్రదర్శనను తిల కించారు. అనంతరం చైర్పర్సన్ ను కళాశాల ఆధ్వర్యంలో శా లువాతో సన్మానించారు. అ ధ్యాపకులు సత్కరించిన అ నంతరం విద్యార్థులు వివిధ ర కాల మిల్లెట్స్ అండ్ సాలిడ్స్ వంటకాల రుచులను చూశా రు. ఈ సందర్భంగా మున్సిప ల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ డిగ్రీ చదివే విద్యార్థినిలు తమ ఆరోగ్య పరిరక్షణకు నిత్యం పౌష్టిక ఆహారం తీసుకోవాలని సూచించారు. చదువుల్లో రా ణిస్తూ జిల్లాకు పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కా ర్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ర ఘు గణపతి, కోటయ్య, స్వ ప్న, నరేష్, కునాల్, బోధన సి బ్బంది పాల్గొన్నారు.



# ప్రజా సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలి

**పోలీసుల పట్ల నమ్మకం పెరి గేలా విశ్వాసం కలిగించాలి**

**పోలీసు ముఖ్య కార్యాలయం నందు 28 ఫిర్యాదుల స్వీకర ణ**

**ప్రజా సమస్యల పరిష్కారానికి పోలీసు అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలు**

**ఎలాంటి అసాంఘిక కార్యక లాపాల సమాచారం 87126 59973 నెంబర్ కు వాట్సప్ ద్వారా తెలియజేయాలి : జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**



**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 30, (ప్రజా జ్యోతి):** ప్రజా సమస్యలకు శాశ్వత ప రిష్కారం చూపాలని జిల్లా ఎ స్పీ అఖిల్ మహాజన్ తెలిపా రు. ప్రతి సోమవారం స్థానిక పోలీసు ముఖ్య కార్యాలయం లో నిర్వహించే ప్రజా ఫిర్యాదులను కార్యక్రమంలో జిల్లా న లు మూలల నుండి ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా ఎస్పీకి స్వయంగా తెలియజేశారు. సమస్యలను వి న్న జిల్లా ఎస్పీ నేరుగా సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలు ఇచ్చి శాశ్వత పరిష్కారాలు చూపా లని, బాధితుల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరిం చాలని తెలిపారు. ప్రజల సమస్యలను పరిష్కరించిన ప్పుడు పోలీసుల పట్ల నమ్మ కం పెరుగుతుందని తెలిపారు. సోమవారం పోలీసు ముఖ్య కార్యాలయంలో దాదాపు 28 ఫిర్యాదులను స్వీకరించారు. వచ్చిన ఫిర్యాదులలో కుటుం బ సమస్యలు, భార్యాభర్తల సమస్యలు, కేసుల పురోగతి, భూ సమస్యలు, తదితర విషయాలు ఉన్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా అసంఘిక కార్యకలాపాలపై ఎలాంటి సమా చారం ఉన్న 8712659973 నెంబర్ కు వాట్సప్ ద్వారా తెలియజేయాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తె లిపారు. గంజాయి, గుడుంబా, పేకాట, మాదకద్రవ్యాలు, ఎలాంటి వాటిపైన అయినా సమాచారం అందించవచ్చు అని, ఈ వాట్సాప్ నంబరుతో నేరుగా జిల్లా ఎస్పీకి చేరు తా యని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీసీ కొండరాజు, ప్ర జా ఫిర్యాదుల విభాగం అధికారిని జైస్వాల్ కవిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి



**జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు**



**నిర్మల్ జిల్లా ప్రతినిధి , మార్చి 30 ,( ప్రజాజ్యోతి ):** ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ఉండాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ తో కలిసి పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను వారు స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. మండలాల వారీగా పెండింగ్ లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులకు సంబంధించి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించేలా పనిచేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా, ప్రజలు విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను అదనపు కలెక్టర్లకు సమర్పించారు. ఈప్రజావాణి కార్యక్రమంలో ఆర్డీఓ రత్నకళ్యాణి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో పకడ్బందీగా జన గణన :జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 30, (ప్రజా జ్యోతి):** దేశ భవిష్యత్తు ప్రణాళికల రూపకల్పనకు, సంక్షేమ పథ కాల అమలుకు జనగణన అ త్యంత కీలకమని జిల్లా కలెక్ట ర్ రాజర్షి షా పేర్కొన్నారు. 'జనగణన నుండి జన కల్యా ణం' అనే నినాదంతో ఈ ప్రక్రి యను అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని ఆయన అధి కారులను ఆదేశించారు. స్థానిక టీటీడీసీలో శనివారం ప్రా రంభమై సోమవారంతో ముగి సిన 'సెన్సస్-2027' ఫీల్డ్ ట్రై నర్ల మూడు రోజుల శిక్షణ కా ర్యక్రమం ముగింపు సమావే శం లో కలెక్టర్ పాల్గొని ట్రైన ర్లకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకం గా చేపడుతున్న ఈ గణనలో ప్రతి వ్యక్తి వివరాలు ఖచ్చితం గా నమోదు కావాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా ఇళ్ల జా బితా తయారీ, గృహ గణన సమయంలో ఎలాంటి పొర పాట్లకు తావు లేకుండా జాగ్ర త్తలు తీసుకోవాలని సూచిం చారు. క్షేత్రస్థాయిలో గణన ని ర్వహించే సిబ్బందికి ఫీల్డ్ ట్రై నర్లు సమగ్ర అవగాహన క ల్పించాలని అన్నారు. డిజిటల్ విధానంలో నిర్వహించనున్న ఈ ప్రక్రియలో సాంకేతిక అంశాలపై పూర్తి పట్టు సాధించా లని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అ దనపు కలెక్టర్ రాజేశ్వర్, ట్రైనింగ్ కలెక్టర్ సలోని చాబ్రా, ప ర్యవేక్షకులు నలంద ప్రియ, మాస్టర్ ట్రైనర్లు కె. శ్రీహరి బా బు, యువరాజ్, సంబంధిత విభాగాల అధికారులు తదిత రులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ వైద్య సేవలను సద్వి నియోగం చేసుకోవాలి

**మున్సిపల్ చైర్మన్ బండారి అనూషా సతీష్**

**ఆదిలాబాద్ టౌన్, మార్చి 30, (ప్రజా జ్యోతి):** ప్రయివేట్ వైద్యానికి ధీటుగా ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్య సే వలు అందించడం జరుగు తుందని, ప్రజలు ఆ సేవలను సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్పర్సన్ బండారి అనూష సతీష్ అన్నారు. సో మవారం ప్రజాపాలన ప్రత్యేక ప్రణాళికల 99 రోజుల కార్యక్ర మంలో భాగంగా శాంతినగర్ లోని పుత్లీబౌలి అర్బన్ హెల్త్ సెంటర్ లో స్పెషలిస్ట్ హెల్త్ క్యాంపు నిర్వహించారు. దీనికి మున్సిపల్ చైర్పర్సన్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించా రు. అనంతరం ప్రజలకు వై ద్యులు వైద్య పరీక్షలు నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్ లు చైర్పర్సన్ ను కలిసి వారి సమస్యలను ఆమె దృష్టికి తీసుకెళ్లారు. తన వంతుగా ఆశాలకు సహకారం అందిస్తానని చైర్పర్సన్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ము న్సిపల్ చైర్పర్సన్ బండారి అ నూష సతీష్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజాల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించిందన్నా రు. 99 రోజుల ప్రత్యేక ప్రణా ళికలతో స్పెషలిస్ట్ వైద్యులతో శిబిరాలను నిర్వహించి వారికి వైద్య సేవలను అంది స్తుంద న్నారు. పుత్లీబౌలి అర్బన్ హె ల్త్ సెంటర్ ప్రయివేట్ కు ధీటు గాఉందని, ఇక్కడ పరిశుభ్రత, వైద్యుల తీరు బాగుందని కొని యాడారు. డబ్బులున్న వారు ప్రయివేట్ వైద్యం చేసుకుం టా ర ని, అదే కూలీ పనులు చేసు కునే వారికి ప్రభుత్వ ఆస్పత్రు లే దిక్కని తెలిపారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఎలాంటి ఇబ్బం దులు లేకుండా ప్రయివేట్ లో లభించే అన్ని రకాల టెస్టులు ఇక్కడ ఉన్నాయని తెలిపా రు. ప్రజలు ప్రభుత్వ వైద్యాన్ని వినియోగించుకోవాలని సూ చించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీఎంహెచ్ ఓ డాక్ట ర్ సాధన, స్థానిక కౌన్సిలర్ న జీర్, శ్రీకాంత్ స్పెషలిస్ట్ వైద్యు లు సందీప్ కుమార్, దీపక్, ఆ స్పత్రి నర్సింగ్ ఆఫీసర్ చంద్ర కళ, సీఓ నవీన్ కుమార్, నా యకులు బండారి సతీష్, మ నోజ్, తౌఫిక్, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్త వంశీ జన్మదిన వేడుకల్లో- అశ్విన్ రెడ్డి

**నేరడిగొండ, మార్చి 30 (ప్రజా జ్యోతి):** మండలంలోని కుమారి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త పర్ల వంశీ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అశ్విన్ రెడ్డి తన క్యాంపు కార్యాలయంలో వంశీతో కేక్ కట్ చేయించి, మిఠాయిలు తినిపించారు. అనంతరం ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉట్నూర్ రామ లక్ష్మణ్ గౌడ్, ఏలేటి రాజు రెడ్డి, సత్యనారాయణ, సుధీర్ రెడ్డి, మనోజ్ ,పర్ల సాయన్న మరియు పలువురు పార్టీ శ్రేణులు పాల్గొని వంశీకి శుభాకాంక్షలు తెలిపారు.



# లోక్‌అదాలత్‌కు భారీ స్పందన

**జిల్లా ఎస్పీ అఖిల్ మ హాజన్ ఐపిఎస్**

**5399 కేసుల పరిష్కారం**

**423 ఎఫ్ఐఆర్,1017 ఈ పె ట్టి,**

**3812 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల పరిష్కారం**

**49 సైబర్ క్రైమ్ కేసులలో బా ధితులకు**

**రూ 9,95,846/- తిరిగి వచ్చేలా కోర్టు ద్వారా ఉత్త ర్వులు జారీ**

**147 ఎక్సైజ్ కేసులకు గాను 7,35,000/- జరిమానా**

**లోక్ అదాలత్ విజయానికి కృ షిచేసిన సిబ్బంది, ప్రతి ఒక్కరి కి అభినందనలు తెలిపిన జి ల్లా ఎస్పీ**

**లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించిన న్యాయ సేవా అధికార సంస్థకు ప్రత్యేక అభి నందనలు**



**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 30, (ప్రజా జ్యోతి):** మార్చ్ 28న జరిగిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమానికి జిల్లా ప్రజల నుండి భారీ స్పం దన వచ్చిందని జిల్లా ఎస్పీ అ ఖిల్ మహాజన్ ఐపిఎస్ తెలి పారు. ఆదివారం పోలీసు ము ఖ్య కార్యాలయం నుండి ఒక ప్రకటన విడుదల చేస్తూ లోక్ అదాలత్ కార్యక్రమంలో పరి ష్కరించిన కేసుల వివరాలను వెల్లడించారు. రాజీమార్గమే రాజమార్గం అంటూ జిల్లా ప్ర జలు, విశేష స్పందనను చూ యించి రాజి కుదుర్చుకొని, ఇ రు వర్గాల కక్షిదారులు విజ యవంతంగా కేసులను పూర్తి చేసుకున్నారని తెలిపారు. జి ల్లాలోని పరిష్కరించబడిన కేసులు మొత్తం 5399 కేసు లుగా గుర్తించబడిందని తెలి పారు. ఇందులో ఐపిసి కేసు లు 423 పరిష్కరించగా, 1017 ఈ పెట్టి కేసులు, డ్రంక్ అం డ్ డ్రైవ్ కేసులు 3812 ఉండ గా వాటికి రూ 38,13,000/- ఫైన్ విధించినట్లు తెలిపారు. వీటన్నింటికీ అదనంగా జిల్లా వ్యాప్తంగా నమోదైన 49 సైబ ర్ క్రైమ్ కేసులలో బాధితులు పోగొట్టుకున్న 9,95,846/- ఉ త్తర్వులు వచ్చినట్టు తెలిపా రు. ప్రత్యేకంగా 147 ఎక్సైజ్ కే సులను పరిష్కరించినట్లు దా నికి గాను 7,35,000/- జరి మానా విధించినట్లు తెలిపా రు. ఎఫ్ఐఆర్ కేసులలో ఈ పెట్టి కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, ఎక్సైజ్ కేసు లు, నేర నిరూపణ ఉన్న నింది తులు స్వయంగా న్యాయస్థా నాలకు హాజరై తప్పులను ఒ ప్పుకోవడంతో ఈ కేసులను పరిష్కరించినట్లు తెలిపారు. పోలీస్ స్టేషన్లో నమోదైన కొట్లా ట, భార్యాభర్తల మధ్య గల వివాహ సంబంధమైన వివా దములు, అత్తింటి వారి వేధిం పులు, అన్ని రకాల క్రిమినల్ కేసులు, నిందితులు బాధితు లు కలిసి హాజరై రాజీమా ర్గం లో రాజీ పడటంతో కేసులను కొట్టివేసినట్లు తెలిపారు. కేసు లను పరిష్కరించడంలో కీలక పాత్ర పోషిస్తూ విధులను ని ర్వర్తించిన కోర్టు డ్యూటీ అధి కారులను జిల్లా ఎస్పీ ప్రత్యేకం గా అభినందించారు. జిల్లా పో లీసు వ్యవస్థతో వివిధ సమా వేశాలు ఏర్పాటు చేస్తూ లోక్ అదాలత్ విజయవంతం కావ డానికి కృషి చేసిన జిల్లా ప్రధా న న్యాయమూర్తి కే ప్రభాకర్ రావు, జిల్లా న్యాయ సేవాధి కార సంస్థకు పోలీస్ శాఖ తర పున ప్రత్యేక కృతజ్ఞతలు తె లిపారు. ప్రతిరోజు శాంతి భద్ర తల సమస్యలను పరిరక్షిస్తూ అదేవిధంగా కోర్టు డ్యూటీ వి ధులను పర్యవేక్షిస్తూ లోక్ అ దాలత్ విజయవంతం కావ డానికి కృషిచేసిన పోలీసు సి బ్బంది ఉట్నూర్ ఎఎస్పీ రు త్విక్ సాయి కొట్టే, ఆదిలాబా ద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, డి సి ఆర్ బి సిబ్బంది సీఐ అంజ మ్మ, ఎస్ఐలు దివ్యభారతి, హకీం, సిబ్బంది సుభాష్ యా దవ్, శ్రీనివాస్, అత్తవుల్లా, ల ఖన్, వినోద్, సతీష్వర్, పెంచా ల వెంకటేశ్వర్లు, సిబ్బంది తది తరులను జిల్లా ఎస్పీ ప్రత్యేకం గా అభినందించారు.

## చిన్నారి పాపకు అరుదైన చికిత్స నిర్వహించి ఆదర్శంగా నిలిచిన



**ఖానాపూర్, మార్చి 30( ప్రజా జ్యోతి ) :** ఖానాపూర్ పట్టణంలోని శాంతినగర్ లో నివాసముంటున్న పేద కుటుంబానికి చెందిన చిన్నారి బాలుడికి అరుదైన చికిత్స చేయించి బి ఆర్ఎస్ అసెంబ్లీ ఇన్చార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ ఆదర్శంగా నిలిచారు ´డెం మండలం ధర్మాజీపేట్ గ్రామానికి చెందిన కడారి శివకుమార్, శిరీష దంపతుల రెండేళ్ల కుమారుడు బన్నీ కొంతకాలంగా మూత్ర సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారు మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో తమ సమస్యను జాన్సన్ నాయక్ దృష్టికి తీసుకెళ్లగా, ఎన్నికల అనంతరం జాన్సన్ నాయక్ చిన్నారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని నిపుణులైన వైద్యులతో సంప్రదింపులు జరిపించి ఆసుపత్రిలో చేర్పించారు.అవసరమైన వైద్య చికిత్స అందేలా చర్యలు చేపట్టారు.సమయానికి శస్త్రచికిత్స జరగడంతో చిన్నారి ఆరోగ్యం మెరుగుపడినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.తమ బిడ్డ ప్రాణాలను కాపాడటానికి సహకరించిన జాన్సన్ నాయక్‌కు సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు

## జంకపూర్ కోదండ రామాలయంలో ఘన తలబ్రాలు -పసుపుకుంకుమ కార్యక్రమం

**ఆసిఫాబాద్ టౌన్ మార్చి 26 ప్రజా జ్యోతి :** ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని జంకపూర్ కోదండ రామాలయంలో పచ్చని పందిరి మరియు తలబ్రాలు పసుపుకుంకుమ కలిపే కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మంగతో పాటు అనేక మహిళలు భక్తిశ్రద్ధతో పాల్గొన్నారు. ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయాయి. మహిళలు సంప్రదాయబద్ధంగా పసుపు, కుంకుమలను కలిపి తలబ్రాలను సమర్పించగా, భక్తి భావన ఆలయంలో ప్రబలంగా ప్రసరించింది. కార్యక్రమం విజయవంతంగా ముగియడంపై నిర్వాహకులను స్థానికులు ప్రశంసించారు.





## ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సర్వసభ్య సమావేశం

**నేరడిగొండ మార్చి 30 (ప్రజాజ్యోతి):** కుమారి గ్రామ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ( పిఎసిఎస్) కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సీనియర్ ఇన్‌స్పెక్టర్ మరియు పర్సన్ ఇన్చార్జ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సి. విక్రాంత్ అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. సమావేశంలో సంఘం తరపున జరిగిన ఆర్థిక లావాదేవీలను, ఆదాయ-వ్యయాల వివరాలను సభ్యుల ముందు ఉంచి ఆమోదం పొందారు. ఈ సందర్భంగా రైతులు తమకు అవసరమైన ఎరువులను సకాలంలో సరఫరా చేయాలని అధికారులకు విన్నవించారు. రైతుల విన్నపాలపై అధికారులు సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో మానిటరింగ్ ఆఫీసర్ సునీత, నేరడిగొండ వ్యవసాయ సంఘ సీఈవో గోలి స్వామి, కుమారి పిఎసిఎస్ సంఘం కార్యదర్శి ప్రవీణ్ , స్టాఫ్ అసిస్టెంట్ వొర్స రాజేందర్ మరియు స్థానిక రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అవార్డులు అధికారుల కృషికి కొలమానం

**రాష్ట్ర ప్రొహిబిషన్ ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు**

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,మార్చి 30 ,( ప్రజాజ్యోతి ):** ఇటీవలే నిర్మల్ జిల్లాకు రెండు స్కోచ్ అవార్డులు లభించినందున, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, రాష్ట్ర ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావును హైదరాబాదులో ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ తో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లాకు రెండు విభాగాల్లో స్కోచ్ అవార్డులు లభించడం ఎంతో గర్వకారణం అని మంత్రి ప్రశంసించారు. పొనికివనం, ఏర్పాటు అమ్మ రక్షిత కార్యక్రమం అమలు విజయవంతంగా కొనసాగిస్తున్నందుకు అధికారులను మెచ్చుకున్నారు. ముమ్మందు ఇదే స్ఫూర్తితో పనిచేసి జిల్లాకు మరింత పేరు తీసుకురావాలని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, జిల్లాలో వినూత్న కార్యక్రమాలు అమలుపరిచేందుకు ప్రోత్సాహం అందిస్తూ, మార్గ నిర్దేశం చేసిన ముఖ్యమంత్రికి, మంత్రి జూపల్లి, సీతక్క, దామోదర రాజనరసింహ లకు కృతజ్ఞతలు తెలియజేశారు. మంత్రిని కలిసిన వారిలో డి ఆర్ డి ఓ విజయలక్ష్మి, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి రాజేందర్, తదితరులు ఉన్నారు.



# మానవత్వం చాటుకున్న మైనారిటీలు గోమాత ప్రసవానికి సహకారం

**ఖానాపూర్ మార్చి 30 (ప్రజా జ్యోతి ) :** ఖానాపూర్ పట్టణం విద్యానగర్ కాలనీ ఎస్బిఐ బ్యాంక్ పరిసర ప్రాంతాల్లో ఒక ఆవు ప్రసవించడానికి ఇబ్బందులు కలుగుతున్న పరిస్థితిని గమనించారు ఈ విషయాన్ని కొంతమంది మైనార్టీలు స్థానిక పట్టణ మైనార్టీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షౌకత్ పాషా కు సమాచారం అందించడంతో పశుసంవర్ధ శాఖకు సంబంధించిన 1962 కు కాల్ చేశారు అయితే పట్టణంలో డాక్టర్ అందుబాటులో లేని కారణంగా వెటర్నరీ అసిస్టెంట్ రమణ గోపాలమిత్ర సంబంధించిన గడ్డి సుధీర్ లకు సమాచారం అందివ్వడంతో స్పందించి విద్యానగర్ కాలనీకి విచ్చేసి ఆవు పడుతున్న వేదనను గమనించారు వెంటనే పలువురు యువకులతో కలిసి ఆవును ప్రసూతి అయ్యేవిధంగాపలు చికిత్సలు జరిపి సుమారు మూడు గంటల పాటు ప్రయత్నించి చివరకు చనిపోయిన ఆవు దూడను వెలికి తీసి, తల్లి ఆవు కు చికిత్స అనంతరం ఆఆవు యజమానికి అప్పగించినట్లు ప్రకటనలో తెలిపారు ఆవు ఆదివారం మధ్యాహ్నం నుంచే ఇబ్బందులు పడుతున్న



విషయాన్ని వాట్సాప్ లో పెట్టిన ఎవరు సహకరించలేదని అనవసర విషయాలకు రాజకీయాలు పురిగొల్పి ఆందోళన చేయడం తప్ప ఇలాంటి సందర్భాల్లో యువత ముందుకు రాకపోవడం బాధాకరమని షౌకత్ పాషా ఆవేదన వ్యక్తం చేశారు కుల మతాల కతితంగా మానవత్వంగా మెలగాల్సిన బాధ్యత ప్రతి పౌరునిపై ఉందని ఆర్మీ రిటైర్డ్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు షౌకత్ పాషా అన్నారు

# అప్రమత్తత.. ప్రాణానికి రక్షణ

-మంచి కంటి చూపుతో ప్రమాదాల నివారణ సాధ్యం

-రోడ్డుపై జాగ్రత్తగా వెళ్ళండి క్షేమంగా ఇంటికి చేరుకోండి

-330 మంది ఆటో, టాక్సీ, లారీ, కార్ డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య పరీక్షలు

-నిష్ణాతులైన వైద్యులచే కంటి పరీక్షల నిర్వహణ

-50 డ్రైవర్లకు ఉచితంగా కంటి అద్దాల అందజేత

-అరైవ్ అలైవ్" లో భాగంగా డిఫెన్సివ్ డ్రైవింగ్ తో ప్రమాదాలను అరికట్టవచ్చు

-జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



**బోథ్, మార్చి 30 (ప్రజా జ్యోతి):** జిల్లా వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు రాష్ట్ర డిజిపి డి శివధర్ రెడ్డి చే ప్రారంభించబడిన అరైవ్ అలైవ్ కార్యక్రమం సందర్భంగా సోమవారం బోథ్ మండల కేంద్రంలోని పరిచయ గార్డెన్ లో జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో ఆటో, టాక్సీ, లారీ, కార్ డ్రైవర్లకు ఉచితంగా కంటి వైద్య పరీక్షలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ముఖ్యఅతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం జిల్లా ఎస్పీ మాట్లాడుతూ డిఫెన్సివ్ డ్రైవింగ్ తో రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని, ప్రతి ఒక్కరూ వాహన నియమ నిబంధనలు పాటిస్తూ ప్రమాదాల లో ప్రాణనష్టాన్ని తగ్గించవచ్చని తెలిపారు. మంచి కంటి చూపుతో ప్రమాదాల నివారణ సాధ్యం అని తెలిపారు. ప్రతి ఒక్క ఆటో యజమాని అభయ మై టాక్సీ ఇస్ సేఫ్ అనే కార్యక్రమంలో పాలు పంచుకోవాలని, దీని ద్వారా లక్ష రూపాయల ప్రమాద బీమా కల్పిస్తుందని తెలిపారు. ఆటోలలో ఇలాంటి అసంఘిక కార్యకలాపాలు చేయవద్దని, డ్రైవర్లకు ఎలాంటి అనుమానం ఉన్న వెంటనే డయల్ 100 ద్వారా పోలీసులకు సమాచారం చేరవేయాలని తెలిపారు. ఈ ఉచిత కంటి పరీక్ష లో బోథ్ చెందిన 330 మంది ఆటో, టాక్సీ, లారీ డ్రైవర్లు పాల్గొన్నట్లు తెలిపారు. వీరందరికీ నిష్ణాతుడైన కంటి వైద్యులు డాక్టర్ బి రామకృష్ణ ఎంఎస్ ఆప్తమాలజీ, వైద్య పరీక్షలను నిర్వహించినట్లు, జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా పరీక్షలను పరిశీలించి, నిరుపేద 50 మంది డ్రైవర్లకు ఉచితంగా కంటి అద్దాలను ఇచ్చారు. నలుగురికి శస్త్ర చికిత్సలు అవసరం ఉండగా వారిని ఆదిలాబాద్ పట్టణంలో ఉచితంగా వైద్య సేవలు అందించనునట్లు తెలిపారు. ముఖ్యంగా ఆటోలలో టాక్సీలలో అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా, గంజాయి మాదకద్ర వ్యాలు లాంటి వాటివి తరలకుండా, నిషేధిత పదార్థాలను, వస్తువులను, వాటిని రవాణా చేయకుండా ఉండాలని తెలిపారు. డ్రైవర్లు ఎట్టి పరిస్థితుల్లోనూ డ్రంక్ అండ్ డ్రైవ్ చేయవద్దని డ్రంక్ డ్రైవ్ చేసిన వాహనాలను సీజ్ చేయబడతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, స్థానిక నాయకులు ఆడే గజేందర్, బోథ్ సీఐ డి గురుస్వామి, ఎస్ఐ లు వి పురుషోత్తం,జి సంజయ్, అసోసియేషన్ అధ్యక్షుడు పెంచాల వెంకటేశ్వర్లు, పోలీసు డాక్టర్ శాంతరాజ్, ఆత్మ చైర్మన్ గొల్ల రాజు, స్థానిక సర్పంచ్ అన్నపూర్ణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మికతతో అభివృద్ధి

**బోథ్, మార్చి 30 (ప్రజా జ్యోతి) :** ఆధ్యాత్మికతతో ఐకమత్యం పెంపొంది అభివృద్ధికి అవకాశం గా మారుతుందని న్యాయవాది పంద్రం శంకర్ సోమవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా బోథ్ మండలంలోని బాబేర గ్రామ పంచాయతీ పరిధిలోని దేవన పల్లె గ్రామంలో నూతనంగా నిర్మించిన హనుమాన్ మందిర్ విగ్రహ ప్రతిష్టపన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆదివాసీ గ్రామాలలో గ్రామస్తులు అందరు కలిసి కట్టుగా నూతన దేవాలయాలు నిర్మాణం చేయడం చాలా గర్వించదగ్గ విషయమని దేవాలయల నిర్మాణం ద్వారా గ్రామంలో ఆధ్యాత్మిక శోభ ఆత్మీయత ఉట్టి పడుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామ పటేల్ ఆత్రం తులసిరం పూజారి చాకటి నాగోరావ్ మాజీ సర్పంచ్ తోడషం గోపాల్ తోడషం నిలకాంత్ రావ్ ఆత్రం మోహన్ గేడం సురేష్ ఆత్రం సుదర్శన్ దేవిదాస్ తదితరులు పాల్గొన్నారు.





# దళిత, బహుజనుల జోలికొస్తే ఊరుకోం.

-పాడి కౌశిక్ రెడ్డి బేషరతుగా క్షమాపణ చెప్పాలి

-డిసిసి కార్యదర్శి లోలపు. పోశెట్టి

**బోథ్, మార్చి 30 (ప్రజా జ్యోతి):** దళిత బహుజనుల జోలికొస్తే ఊరుకునేది లేదని డిసిసి కార్యదర్శి లోలపు పోశెట్టి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ వేదికగా కడియం శ్రీహరి పై చేసినట్టు వ్యాఖ్యలు, వ్యక్తిగత ఆరోపణలు మంచివి కావని దళిత బహుజనుల పట్ల ఇంత నిర్లక్ష్యం తగదని హితవు పలికారు. పాడి కౌశిక్ రెడ్డి చేసినటువంటి వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకొని యావత్ బహుజనులకు క్షమాపణ చెప్పలన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి కార్యదర్శి చౌహన్ హరి సింగ్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అమృత్ రావ్ పాటిల్,బోథ్ కాంగ్రెస్ నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు జుశీగాల భోజన్న, నాయకులు భీంరావు పాటిల్, మనేశ్వర్ సోమన్న, తదితరులున్నారు.

# హనుమాన్ ఆలయానికి 1లక్ష రూపాయల విరాళం



**బాసర మార్చి 30 (ప్రజా జ్యోతి):** బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి క్షేత్రంలోని రేణుకపూర్ దక్షిణముఖి హనుమాన్ ఆలయ అభివృద్ధి కొరకు గ్రామానికి చెందిన బాపూజీ జ్ఞానిపటేల్ తనయుడు పుట్టినరోజు శుభ సందర్భంగా ఒక లక్ష రూపాయల చెక్కును గురుస్వామి శ్రీనివాస్ కు అందజేశారు. ముందుగా హనుమాన్ స్వామి సన్నిధిలో జ్ఞాని పటేల్ ప్రత్యేక పూజలు చేశారు. వీరికి గురుస్వామి ఆంజనేయస్వామి హారతి అందజేసి ఆయనకు శాలువాతో సన్మానించి ఆశీర్వదించారు. ఇలాంటి మన పురాతన హిందూ దేవాలయాల అభివృద్ధి కొరకు కృషి చేస్తున్న జ్ఞాని పటేల్ ను ఆంజనేయ స్వాములు అభినందించారు. ఇటీవలే రేణుకాపూర్ హనుమాన్ ఆలయ అభివృద్ధి కొరకు భక్తులు తమ వంతుగా సహాయ సహకారాలు అందిస్తున్నారని తెలిపారు.



## ట్రాఫిక్ నియమ నిబంధనలపై అవగాహన కార్యక్రమం



**మంచిర్యాల, 30,మార్చి (ప్రజా జ్యోతి):** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాల, మంచిర్యాలలో ట్రాఫిక్ నియమ నిబంధనలపై అవగాహన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంచిర్యాల పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న దివాకర్ విద్యార్థులకు ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యతను వివరించారు. డ్రైవింగ్ చేసేవారు తప్పనిసరిగా లైసెన్స్ కలిగి ఉండాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం తప్పనిసరని సూచించారు. ఎవరైనా ఆకతాయిలు వేధింపులకు గురిచేస్తే వెంటనే 100 నంబర్‌కు డయల్ చేయాలని తెలిపారు. తెలియని వ్యక్తులకు ఫోటోలు, ఫోన్ నంబర్లు పంపవద్దని హెచ్చరించారు. ప్రమాదాలను నివారించాలంటే ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం ఎంతో అవసరమని అన్నారు. కార్యక్రమంలో కానిస్టేబుల్ ఏ. గణేష్‌తో పాటు స్పెషల్ ఫోర్స్ క్యూ ఆర్టి సభ్యులు పాల్గొన్నారు. కార్యక్రమం ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ జి. ప్రభావతి ఆధ్వర్యంలో నిర్వహించగా, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామాక పాండురంగ శర్మ, టి. కవితా రాణి (కామర్స్), అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్ నిర్వ హిస్తున్న పదిమంది పై కేసు, అరెస్ట్, రిమాండ్



**ఇచ్చోడ, మార్చి 30, (ప్రజా జ్యోతి):** ఇచ్చోడ మండలం లో ఐపీ ఎ ల్ (క్రికెట్) బెట్టింగ్ నిర్వహిస్తు న్న 10 మంది వ్యక్తులపై కేసు నమోదు చేసి రిమాండ్ కి తర లించినట్లు ఇచ్చోడ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బండారి రాజు తెలిపారు. సోమవారం ఉదయం 10 గంటలకు ఇచ్చో డ మండల పరిధిలోని బృందా వన్ కాలనీ ప్రాంతంలో ఎంప్లా యీస్ కాలనీ కి చెందిన గొలు సుల విజయ్ అనే వ్యక్తి ఇచ్చో డ లోని తన స్నేహితులు అ యినటు వంటి దందుగుల మురళి, జాదవ్ రాము, కాంబ్లే ఆకాష్, సీడం రవి, కాంబ్లే రా జ్ కుమార్, కాంబ్లే అరుణ్, దా సన్న దేవాల, కాంబ్లే శశి కు మార్, సీపెల్లి శ్రీనివాస్ అను వ్యక్తులు చిట్టీల రూపంలో ఐ పిఎల్ బెట్టింగ్ నిర్వహిస్తు న్నా రని నమ్మదగిన సమాచారం మేరకు, ఇచ్చోడ పోలీస్ సి బ్బంది అక్కడికి చేరుకొని అట్టి బెట్టింగ్ నిర్వహిస్తున్న విజయ్ తోపాటు బెట్టింగ్ లో పాల్గొం టున్న వ్యక్తులను పట్టుకొని పంచనామా నిర్వహించి 3 మోటార్ సైకిల్లు, 9 మొబైల్ ఫోన్లు, 4470/- నగదు స్వా ధీనం చెసుకుని పోలీస్ స్టేషన్ కి తీసుకువచ్చి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఆ వ్య క్తులను అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించినట్లు ఇచ్చోడ పో లీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బండారి రాజు ఒక ప్రక టనలో తెలిపారు. దేశం లో ఐపిఎల్ క్రికెట్ మ్యాచ్ నడుస్తుండటంతో అ మాయకపు ప్రజలను మోసం చేసి ఎలాగైనా తక్కువ సమ యంలో ఎక్కువ డబ్బులు సం పాదించాలని ఉద్దేశంతో చిట్టీ ల రూపం లో గాని, ఆన్లైన్ లో గాని, బెట్టింగ్ అప్స్ రూపం లో గానీ మరి ఏవైనా ఇతర విధం గా బెట్టింగ్ నిర్వహిస్తే చట్ట ప రంగా కఠినమైన చర్యలు తీ సు కుంటామని హెచ్చరించా రు.

# ప్రతిపక్ష పార్టీల ఆరోపణలు అవాస్తవం



**లమంచిర్యాలరూరల్ మార్చి30(ప్రజాజ్యోతి):** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ బడ్జెట్ సమావేశం జరిగిన సందర్భంలో ప్రతిపక్ష పార్టీల నాయకులు అవాస్తాలు మాట్లాడి ప్రజలను పక్కదారి పట్టించే విధంగా మాటల గారడి చేశారని మేయర్ ధర్ని మధుకర్ ఆగ్రహించారు. ఇటీవల ప్రవేశపెట్టిన కార్పొరేషన్ బడ్జెట్‌లో ప్రజా సంక్షేమానికి సంబంధించిన కీలక అంశాలను విస్మరించారని ప్రతిపక్ష నాయకులు ఆరోపించడం బాధాకరం. ఈఆరోపణలకు మేయర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎప్పుడూ ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని నిర్ణయాలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. తై బజార్ అంశాన్ని బడ్జెట్‌లో పొందుపరచకపోవడానికి కారణం అక్కడ వ్యాపారం చేసే బీద ప్రజలపై ఆర్థిక భారం పడకుండా చూడడమేనని తెలిపారు. బడ్జెట్‌లో చేర్చినట్లయితే మున్సిపల్ కార్పొరేషన్‌కు కొన్ని రుసుములు విధించాల్సి వచ్చే అవకాశం ఉందని, దీంతో చిన్న వ్యాపారులు ఇబ్బందులు పడే ప్రమాదం ఉందని వివరించారు. అందుకే బజార్ నిర్వహణను బడ్జెట్‌లో ప్రత్యేకంగా పొందుపరచలేదని చెప్పారు. కార్పొరేషన్ కార్యకలాపాల కోసం అవసరం అయ్యే జిరాక్స్ ల కోసం 12లక్షల50వేలు కేవలం అంచనా బడ్జెట్ మాత్రమేనని తెలిపారు. 202425 సంవత్సరానికి సుమారు రూ.2 లక్షల 24 వేల వరకు మాత్రమే అవసరమైందని, గత ఏడాది చేసిన ఖర్చుల ఆధారంగా 202526 సంవత్సరానికి సుమారు రూ.12 లక్షల 10 వేల మేర ఖర్చు అయిందని. ఎన్నికల సమయంలో అవసరమైన పనులు,, సర్వే ఏర్పాట్ల కోసం ఈ నిధులు వినియోగించబడినట్లు వివరించారు. అనవసర ఖర్చులు జరిగాయనే ఆరోపణల్లో వాస్తవం లేదని పేర్కొన్నారు. పట్టణ ప్రణాళిక నిధుల విషయంలో కూడా ప్రతిపక్షం చేస్తున్న వ్యాఖ్యలు అసత్యమని మేయర్ తెలిపారు. గత ప్రభుత్వం విడుదల చేసిన నిధులు ఎంత,వాటిని ఎక్కడ వినియోగించారో ప్రతిపక్ష నాయకులే ప్రజలకు వివరించాలని సవాలు చేశారు. మున్సిపల్ కార్పొరేషన్ పారదర్శకంగా పని చేస్తోందని,ప్రతి రూపాయి ప్రజా ప్రయోజనాలకే వినియోగిస్తామని అన్నారు. అదే సమయంలో పట్టణంలో కుక్కలు,కోతుల బెడద ఉందని ప్రతిపక్షం ఆరోపించింది.



## ఆలయాలు సంస్కృతి సాంప్రదాయాలకు నిలయాలు

**బోథ్, మార్చి 30 (ప్రజా జ్యోతి):** బోథ్ మండల కేంద్రంలోని శివ భక్త మార్కండేయ ఆలయ నిర్మాణానికి భూమి పూజ, శంకుస్థాపన కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా హాజరైన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ చేతుల మీదుగా ఘనంగా నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ, ఆలయాలు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని, ప్రజల ఆధ్యాత్మికాభివృద్ధికి ఇలాంటి దేవాలయాలు ఎంతో అవసరమని తెలిపారు. ఆలయ నిర్మాణానికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కుర్మే అన్నపూర్ణ మహేందర్, బోథ్ బ్లాక్ ఆత్మ చైర్మన్ గొర్ల రాజు యాదవ్, పద్మశాలి సంఘం అధ్యక్షుడు మెరుగు బోజన్న యాదవ్,మాజీ ఎంపీటీసీ పాక్స్ డైరెక్టర్ చట్ల ఉమేష్,మాజీ సర్పంచ్ మెరుగు దాస్, బారె నాగేందర్,యువ నాయకుడు సన్నీ రెడ్డి, మరియు గ్రామ పెద్దలు, భక్తులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు ఆదిలాబాద్ లో శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ ఉద్యాన వ నం పండ్ల చెట్ల కు వేలం

**ఇచ్చోడ, మార్చి 30, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ తె లంగాణ ఉద్యాన విశ్వ విద్యా లయ పరిధిలోని ఉద్యాన పా లిటెక్నిక్ కళాశాలలో నేడు (మంగళవారం) ఉదయం 11: 00 గంటలకు మామిడి (208) చెట్లు, నిమ్మ (30 )చెట్లు ఫల సాయపు హక్కుల కోసం కొ లు వేలం (ఓపెన్ ఆక్షన్) నిర్వ హించనున్నట్లు కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కే ప్రభావతి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వేలంలో అత్యధిక ధర పలికి న వారికి మాత్రమే ఫలసాయ పు హక్కులు షరతులకు లో బడి ఇవ్వ బడునని పేర్కొన్నా రు. ఔత్సాహికులు ఈ వేలం లో (ఓపెన్ ఆక్షన్) పాల్గొని స ద్వినియోగం చేసుకోవాలని కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. కె. ప్రభావతి కోరారు.



# పెరుగుతున్న ద్రవ్యోల్బణం, వైద్య ఖర్చులు, జీవన వ్యయం కారణంగా ప్రస్తుత పెన్షన్ సరిపోవడం లేదు



**మంచిర్యాల, 30,మార్చి (ప్రజాజ్యోతి):** న్యూ ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద కోల్ పెన్షనర్స్ నిర్వహిస్తున్న ధర్నాకు సంఘీభావంగా సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులు సమావేశం నిర్వహించారు. గ్రేటర్ హైదరాబాద్ ఘట్కేసర్ సర్కిల్ పరిధిలోని సుప్రభాత్ టౌన్ షిప్, కొర్రెములలో ఈ సమావేశం సోమవారం జరిగింది. సోమవారం (మార్చి 30 ) న్యూఢిల్లీ,జంతర్ మంతర్‌లో ఆల్ ఇండియా కోల్ పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బొగ్గు రంగ ఉద్యోగులకు పెన్షన్ పెంపు కోరుతూ ధర్నా జరుగుతోంది. అయితే ఆర్థిక, ఆరోగ్య సమస్యల కారణంగా హైదరాబాద్ ప్రాంతానికి చెందిన సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులు ఢిల్లీకి వెళ్లలేకపోయారు. ఈ నేపథ్యంలో స్థానికంగా సమావేశమై ప్లకార్డులు పట్టుకొని తమ మద్దతును తెలిపారు.ఈ సందర్భంగా వారు కోల్ ఇండియా లిమిటెడ్, సింగరేణి సంస్థలలో పనిచేసి రిటైర్ అయిన ఉద్యోగులకు కనీస పెన్షన్ 10 చెల్లించాలని డిమాండ్ చేశారు. కోల్ మైన్స్ పెన్షన్ స్కీమ్-1998 ప్రకారం ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి పెన్షన్ సవరణ చేయాలని కోరారు. సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్ మాట్లాడుతూ, ప్రాణాలను పణంగా పెట్టి లోతైన బొగ్గు గనుల్లో దశాబ్దాల పాటు కష్టపడి పనిచేసిన కార్మికులు ప్రస్తుతం తక్కువ పెన్షన్‌తో జీవనోపాధి కొనసాగించడం కష్టంగా మారిందన్నారు. పెరుగుతున్న ద్రవ్యోల్బణం, వైద్య ఖర్చులు, నిత్యావసరాల ధరల పెరుగుదల కారణంగా ప్రస్తుత పెన్షన్ సరిపోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. 1998 నుంచి అమల్లో ఉన్న కోల్ మైన్స్ పెన్షన్ స్కీమ్ ప్రకారం ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి పెన్షన్ సవరించాల్సి ఉన్నప్పటికీ అమలు కావడం లేదన్నారు. గత ఐదు సంవత్సరాలుగా న్యూ ఢిల్లీ, వారణాసి, కోల్‌కత్తా, కొత్తగూడెం, నాగ్‌పూర్, గోదావరిఖని వంటి ప్రాంతాల్లో నిరసనలు చేపట్టినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదని తెలిపారు.ద్రవ్యోల్బణం పెరిగినా, డి.ఏ లేకపోవడం వల్ల పెన్షన్ మరింత తగ్గిపోతుందని, రిటైర్డ్ ఉద్యోగులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. కోల్ మైన్స్ పెన్షన్ ఫండ్‌ను బలోపేతం చేసి, కనీస పెన్షన్ 10 వేలు చెల్లించాలని, డి.ఏతో కూడిన పెన్షన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉచిత వైద్య సదుపాయాలు కల్పించాలని, వితంతువులకు ఫ్యామిలీ పెన్షన్ చెల్లింపులో ఆలస్యం నివారించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బంగారి రాజయ్య, కె.బీరయ్య, సామంతుల నర్సింగ్ రావు, గీస కనకయ్య, కొట్టే మల్లయ్య, ఎం.రాజానర్సు, సీఎచ్.నర్సయ్య, రఫీక్, మదనయ్య, రామరాజు, సుభాష్ రెడ్డి, మునిందర్ రెడ్డి, రాజమల్లు, టి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ టెండర్లు వేసి ప్రజాదానాన్ని మంచిర్యాల ఎమ్మెల్యే దోచుకుంటున్నారు

**మంచిర్యాల, 30, మార్చి (ప్రజా జ్యోతి):** అక్రమ టెండర్లు వేసి ప్రజాదానాన్ని మంచిర్యాల ఎమ్మెల్యే దోచుకుంటున్నారని, ప్రజా ధనాన్ని వృధా చేస్తే బిఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్ అన్నారు. మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు ఇంటి వద్ద సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో విజిత్ కుమార్ మాట్లాడుతూ, అక్రమ టెండర్లు వేసి ప్రజాధనాన్ని ఎమ్మెల్యే దోచుకుంటున్నారని ఆరోపించారు.మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలోని వేంపల్లి ఇండస్ట్రియల్ పార్క్ పేరిట పెద్ద కుంభకోణానికి పాల్పడుతున్నారని పేర్కొన్నారు. 13-07-2025 న ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క శంకుస్థాపన చేసిన సందర్భంగా హడావిడిగా పనులు చేపట్టారని తెలిపారు. సంవత్సరం తర్వాత అదే పనులకు 11-03-2026న 1.48 కోట్ల టెండర్లు పిలవడం అనుమానాస్పదమని అన్నారు.అక్రమ టెండర్లకు సహకరిస్తున్న అధికారులపై భవిష్యత్తులో చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు. సుమారు 200 ఎకరాల దళిత, బీసీ భూములను తక్కువ ధరలకు బలవంతంగా సేకరించారని ఆరోపించారు. ఇండస్ట్రియల్ పార్క్ కోసం సేకరించిన భూమిని తరువాత రెసిడెన్షియల్‌గా మార్చి డబ్బులు ఇచ్చిన వారికి కేటాయించే కుట్ర జరుగుతోందని తెలిపారు. ఇండస్ట్రియల్ పార్క్ పేరిట 500 కోట్ల అవినీతి జరుగుతోందని, అదనంగా మున్సిపల్ కార్పొరేషన్‌లో 1.40 కోట్ల కుంభకోణం జరుగుతోందని అన్నారు.

## జైపూర్‌లో అరైవ్ అలైవ్ అవగాహన కార్యక్రమం

**జైపూర్, మార్చి 30: ప్రజా జ్యోతి :** రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజల్లో అవగాహన కల్పించే ఉద్దేశంతో రామగుండం పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో అరైవ్ అలైవ్ ఫేజ్-3 కార్యక్రమం భాగంగా జైపూర్‌లో దుబ్బపల్లి ఫంక్షన్ హాల్ లో సోమవారం రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ రోడ్డు భద్రతపై ప్రజల్లో చైతన్యం పెంపొందించడమే కార్యక్రమం లక్ష్యమని తెలిపారు. ట్రాఫిక్ నియమాలపై అవగాహన సదస్సులు, వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. యువత, విద్యార్థులు తమకు తెలిసిన రోడ్డు భద్రత అంశాలను ఇతరులకు తెలియజేయాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, హెల్మెట్, సీట్‌బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వొద్దని తల్లిదండ్రులకు హెచ్చరించారు. రాత్రి సమయంలో జాగ్రత్తగా వాహనాలు నడపాలని, పాదచారుల భద్రతపై దృష్టి పెట్టాలని పేర్కొన్నారు.ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలు పాటిస్తే ప్రమాదాలను తగ్గించవచ్చని, రామగుండం కమిషనరేట్‌ను ప్రమాదరహితంగా తీర్చిదిద్దేందుకు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏసీపీ వెంకటేశ్వర్లు,సీఐ నవీన్,ఇన్స్పెక్టర్లు బన్సీలాల్,కృష్ణ,జైపూర్ ఎస్ఐ రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.






## మధ్యాహ్న భోజన కార్మికులకు ఎన్నిక హామీ మేరకు రూ.10,000 చెల్లింపును డిమాండ్

**ఆసిఫాబాద్ మార్చి 30 ప్రజా జ్యోతి :** తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించగా, జిల్లా కలెక్టర్ హరిత గారికి వినతిపత్రం సమర్పించారు. సిఐటియు జిల్లా కార్యదర్శి జె. రాజేందర్ తెలిపారు, రాష్ట్ర వ్యాప్తంగా మధ్యాహ్న భోజన కార్మికులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రూ.10,000 చెల్లించాలి. ఈ చెల్లింపులు వచ్చే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో కేటాయించాలని, పెండింగ్‌లో ఉన్న గుడ్ల బిల్లులు, వేతనాలు వెంటనే చెల్లించాలని, పిల్లలకు ఇచ్చే మెనూ చార్జీలను పెంచాలని డిమాండ్ చేశారు. అదనంగా, ప్రతి స్కూల్‌కు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందించాలి, గుర్తింపు కార్డులు ప్రభుత్వం ఇవ్వాలి, కాటన్ బట్టల యూనిఫారమ్ అందించాలి, సామాజిక భద్రత కల్పించాలి, ప్రమాద బీమా, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు, ఎలాంటి షరతుల లేకుండా బ్యాంక్ రుణాలు అందించాలి అని కోరారు. ధర్నాలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి వెలిశాల క్రిష్ణమాచారి, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కొట్రంగి శారద, పాగడి మాయ, జిల్లా నాయకులు చంద్రకళ కొడప, భీంబాయి మీరాబాయి, లక్ష్మి, సందూర్ షావు, కైలాష్ సీతాబాయి, స్రవంతి నాగలక్ష్మి, ఊర్మిళపద్మ, శ్యామల, సాయిప్రియ, విజయ, కమల, వనిత తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి రిటైర్డ్ కార్మికుల గ్రాట్యుటీ డబ్బులు ఇప్పించాలి

**మంచిర్యాల జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం**

**మంచిర్యాల, మార్చి 30 (ప్రజా జ్యోతి):** సింగరేణి రిటైర్డ్ కార్మికుల గ్రాట్యుటీపై సీలింగ్‌ను 20 లక్షలకు పెంచిన తర్వాత కూడా, వారికి రావాల్సిన సేవా కాలానికి సంబంధించిన పూర్తి గ్రాట్యుటీ చెల్లింపులు జరగడం లేదని రిటైర్డ్ కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు సోమవారం " ప్రజావాణి" లోజిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. కార్మికులు తెలిపిన వివరాల ప్రకారం, గ్రాట్యుటీ చట్టాన్ని పట్టించుకోకుండా సింగరేణి యాజమాన్యం ఏకపక్షంగా వ్యవహరిస్తూ, కార్మికులను ఆర్థిక ఇబ్బందులకు గురి చేస్తోందన్నారు. ఈ సమస్యపై రామగుండం ఏఎల్సీ మరియు ఆర్ఎంసీ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ, ఎటువంటి పరిష్కారం లభించలేదని ఆ న్నారు.కేంద్ర కార్మిక శాఖ ప్రాంతీయ అధికారి ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ, సింగరేణి యాజమాన్యం వాటిని కూడా అమలు చేయకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. రిటైర్డ్ కార్మికుల పట్ల వివక్షత చూపుతూ ద్వంద్వ వైఖరి అవలంబిస్తోందని ఆరోపించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్‌ను కలిసిన కార్మికులు, తమ గ్రాట్యుటీ బకాయిలను వెంటనే చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అయితే, ఈ విషయంలో సింగరేణి యాజమాన్యం హైకోర్టు నుంచి స్టే తీసుకువచ్చిందని కలెక్టర్ తెలిపినట్లు కార్మికులు వెల్లడించారు. అదేవిధంగా, ముందుగా సింగరేణి క్వార్టర్లు ఖాళీ చేయాలని సూచించడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు.తమ సమస్యపై న్యాయం జరగకపోతే కలెక్టర్ కార్యాలయం ఎదుట దశలవారీగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సారు మురళీధర్, ఎండి అనీఫ్, టి మణిరాం సింగ్, నామని వెంకటస్వామి, గుడి రాజయ్య, ఎం. శంకరయ్య, మాయ మల్లయ్య, కూరపాటి గురవయ్య, గూగులో సారయ్య, పిట్టల నరసయ్య, గాజుల రామకృష్ణ, కనుగంటి కుమారస్వామి, ఓదేలు, బొల్లు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.